తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

గురువారం

05 ఫిబ్రవరి 2026

పేజీలు : 10

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు

### ఒకరు మృతి మరొకరి పరిస్థితి విషమం



**హత్నూర ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలోని గోవింద్ రాజు పల్లి గ్రామ శివారులో బుధవారం రాత్రి చోటుచేసుకుంది.విశ్వసనీయ సమాచారం మేరకు అందోల్ మండలం తాలెల్మ గ్రామానికి చెందిన వడ్ల శ్రీకాంత్,కమ్మరి వినయ్ అను ఇద్దరు యువకులు బైకుపై జోగిపేట నుండి హత్నూర వైపు వస్తుండగా సిరిపుర గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి తన కారులో హత్నూర నుండి సిరిపురం వైపు వెళ్తూ ఎదురుగా వస్తున్న బైకును ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో బైక్ పై వెళ్తున్న వినయ్(30) అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాల పాలైన శ్రీకాంత్ పరిస్థితి విషమంగా ఉంది.ఈ ప్రమాదంలో కారు ఫల్టీ కొడుతూ రోడ్డు కిందికి దూసుకుపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి ప్రమాద ఘటనను పరిశీలించారు.మృతదేహంతో పాటు క్షతగాత్రుని అంబులెన్స్ లో జోగిపేట ఆసుపత్రికి పోలీసులు తరలించారు.

# టికెట్ల కేటాయింపులో అన్ని కులాలకు అవకాశం

### రానివారికి సముచితస్థానం కల్పిస్తాం

### డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్




**మహబూబ్‌నగర్ బ్యూరో జనవరి 04 (జనంసాక్షి) :** కార్పొరేషన్లో టికెట్ల కేటాయింపులో అన్ని కులాలకు అవకాశాలు కల్పించినట్లు డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొత్తం 60 డివిజన్లలో 52 సీట్లను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు కేటాయించడం జరిగిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈమేరకు సీట్ల కేటాయింపు జరిగిందన్నారు. చాలా మంది పార్టీ సీనియర్లకు అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. కాని కొంతమంది సీనియర్లకు టికెట్లు ఇవ్వలేకపోయామని తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో చాలా మంది పార్టీలో చేరినప్పుడూ టికెట్లు ఇస్తామని వాగ్దానం చేశామని, అందువల్ల వారికి ఇవ్వడం జరిగిందన్నారు. టికెట్లు రాని వారికి రాబోయే రోజుల్లో మంచిస్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. టికెట్ ఆశించి దక్కకపోవడంతో చాలా మంది పోటీల్లో ఉన్నారని, రెబల్స్ నిలబడ్డవారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పాటుపడాలని కోరారు. రెబల్స్ పోటీచేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ 50కిపైగా డివిజన్లలో గెలుపొందేలా ప్రజలు పార్టీకి మద్దతుగా నిలిచి విజయాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు చంద్రకుమార్ గౌడ్, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు అంజయ్య చారి, బాలకిషన్, గట్టు వెంకటరెడ్డి, గౌస్ పాష, చెన్న కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## అవసరానికి వాడుకుని వదిలేస్తారా?

చల్లాపై 'సీజనల్ పాలిటిక్స్' ముద్ర

మెయిన్‌లో..

# మక్తల్ మున్సిపల్ హస్తగతం అయ్యేనా..?

- **మరోసారి కమలం జెండా ఎగురునుందా.?**
- **మున్సిపల్ చైర్మన్ పై బీజేపీ, కాంగ్రెస్ గురి**
- **మంత్రి వాకిటి శ్రీహరికి ప్రతిష్టాత్మకంగా మారిన మక్తల్ మున్సిపాలిటీ**
- **గులాబీదళం పట్టు సాధిస్తుందా..?**

**మక్తల్, ఫిబ్రవరి 04(జనంసాక్షి) :** మక్తల్ మున్సిపాలిటీ ఈసారి హస్తగతమవుతుందా ?మరోసారి కమలం జెండా ఎగరనుందా ? మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నేపథ్యంలో ఎక్కడ చూసిన ఇదే చర్చ జరుగుతుంది. రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మక్తల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఈ మున్సిపాలిటీ ప్రతిష్టాత్మకంగా మారింది. మంత్రి శ్రీహరి నియోజకవర్గంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతుండడంతో ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు ఉంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. అదేసమయంలో స్థానికంగా బిజెపి బలంగా ఉండడంతో కాంగ్రెస్ పార్టీలోనూ తమ గెలుపు అవకాశాలపై అంతర్మదనం కొనసాగుతోంది. మంత్రి శ్రీ హరికి ఈ ఎన్నిక ప్రతిష్టాత్మకమే అని చెప్పవచ్చు. మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లా నే కాకుండా తెలంగాణలో బిజెపి మక్తల్ మున్సిపాలిటీని గత ఎన్నికల్లో సాధించడం జరిగింది. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అప్పటి ఎమ్మెల్యే విశ్వ ప్రయత్నాలు చేసినప్పటికీ కమలం జెండా ఎగరేసింది. మొత్తం 16 వార్డులు ఉండగా 8 వార్డుల్లో బిజెపి అభ్యర్థులు గెలుపొందారు. రెండు వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ, అధికార బిఆర్ఎస్ పార్టీ 5 వార్డుల్లో గెలుపొందగా ఒక స్థానంలో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం మక్తల్ మున్సిపాలిటీనీ ఏ విధంగానైనా దక్కించుకునేందుకు కాంగ్రెస్ అభ్యర్థులతో పొత్తులకు చేసిన ప్రయత్నాలను బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య రాజకీయ ఎత్తుగడల ముందు బిఆర్ఎస్ ఆటలు సాగలేదు -కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన ఇద్దరు అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థి మద్దతుతో బిజెపి చైర్మన్, వైస్ చైర్మన్ స్థానాలను కైవసం చేసుకుని తొలి మున్సిపల్ ఎన్నికల్లో కమలం జెండా ఎగరేసింది. రెండోసారి జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి మక్తల్ మున్సిపాలిటీ కమలం జెండా ఎగురుతుందా లేదా ఈసారి హస్తగతం చేసుకుంటుందా అన్న వాదన చర్చ బలంగా నడుస్తుంది బిజెపి మక్తల్‌లో బలమైన శక్తిగా ఉండటంతో మొదటి మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు సాధించింది. రెండు స్థానాల్లో స్వల్ప ఓట్లతో ఓడినప్పటికీ 8 స్థానాల్లో గెలిచి అధికారాన్ని కేజీకించుకుని ఈసారి కూడా రెండోసారి మున్సిపాలిటీ ని కైవసం చేసుకునే ప్రయత్నం బిజెపి నేతలు చేస్తున్నారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి స్థానికుడైన డాక్టర్ వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేగా గెలుపొందడం ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా ఉండటంతో కాంగ్రెస్ పార్టీకి మంత్రి వాకిటి శ్రీహరికి మక్తల్ మున్సిపాలిటీ ప్రతిష్టాత్మకంగా మారింది. ఎలా గైనా ఈసారి మక్తల్ మున్సిపాలిటీ హస్తగతం చేసుకోవాలని విశ్వప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సొంతంగా మున్సిపాలిటీలో అధికారం దక్కించుకునే విధంగా ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలని సూచించారు. మక్తల్ లో బిజెపి బలంగా ఉండడం వల్ల అవసరమైతే తన ఓటు హక్కును అక్కడే వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుందని బహిరంగంగా ప్రకటించారు. అంటే మక్తల్ లో బిజెపిని ఏ విధంగానైనా ఎదుర్కొని ఈసారి మున్సిపాలిటీని హస్తగతం చేసుకోవాలనే ప్రయత్నం ఇప్పటికే మంత్రి వాకిటి శ్రీహరి అంతర్గతంగా ప్రారంభించారు. పలు వార్డుల్లో గత నెల రోజులుగా సిసి రోడ్లు, డ్రైనేజీలు, మిషన్ భగీరథ పైపైన్ పనులను ముమ్మరంగా ప్రారంభించారు. ఎన్నడూ లేని విధంగా ప్రతి వార్డుల్లో మంత్రి పర్యటిస్తూ స్థానికలతో మమేకమవుతూ మీ వాడిగా అండగా నిలవాలని అభ్యర్థించారు. ఎట్టి పరిస్థితుల్లో మక్తల్ మున్సిపాలిటీ హస్తగతం చేసుకోవాలన్న దృఢ సంకల్పంతో మంత్రి వాకిటి శ్రీహరి పావులు కదుపుతున్నారు. మంత్రి ప్రయత్నం ఫలించి మున్సిపాలిటీని హస్తగతం చేసుకుంటారా? లేదా కమలం మరోసారి తన సత్తా చాటుతుందా వేచి చూడాలి. అయితే గడిచిన కొంతకాలంగా మంత్రి వాకటి




శ్రీహరి చేపడుతున్న అభివృద్ధి పనులకు పట్టణ ప్రజలు మద్దతు తెలిపే అవకాశం కనబడుతుంది మక్తల్ లో 150 పడకల ఆస్పత్రి నిర్మాణం ఇండిగ్రెట్డ్ స్కూల్ అదేవిధంగా డిగ్రీ కళాశాలకు సొంత భవనం ఏర్పాటుకు చర్యలు చేపట్టడం పట్టణంలో పెద్ద ఎత్తున కోట్ల రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మించడం ఇందిరమ్మ ఇండ్ల వంటి అభివృద్ధి పనులతో కాంగ్రెస్కు అనుకూలంగా మారే అవకాశం కనబడుతుందని భయపడుతున్నారు. అయితే బిఆర్ఎస్ సైతం ఈసారి తన పట్టు నిలుపుకుంటుందా అన్న చర్చ నడుస్తోంది.

గత ఎన్నికల్లో 5 స్థానాల్లో గెలుపొందిన బిఆర్ఎస్ చైర్మన్ వైస్ చైర్మన్ స్థానాలను దక్కించుకునేందుకు కాంగ్రెస్ ఇండిపెండెంట్ అభ్యర్థితో పాటు బిజెపిని నిలువునా చీల్చేందుకు విశ్వ ప్రయత్నం చేసింది. అయినప్పటికీ బిఆర్ఎస్ ప్రయత్నాలకు గండికోటి బిజెపి మున్సిపాలిటీలో కమలం జెండాను ఎగరవేసింది. ఈసారి జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి గత ఎన్నికల్లో పోటీ చేసిన పలువురు అభ్యర్థులు ఆశావాహులు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడంతో అనేకమంది పోటీచేసేందుకు సైతం ముందుకు రావడం లేదన్న వార్త వినపడుతోంది. అయితే కాంగ్రెస్ కు ఏమాత్రం తీసిపోని విధంగా దీటుగా బిఆర్ఎస్ కేడర్ ఈసారి తమ సత్తా చాటెందుకు సన్నద్ధమవుతున్నారు. మాజీ ఎమ్మెల్యే చిటెం రామ్మోహన్ రెడ్డి ఇటీవల మున్సిపల్ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించి ఎన్నికల్లో గెలుపొందేందుకు పోటీ చేసే అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈసారి మక్తల్ మున్సిపాలిటీనికైవసం చేసుకోవాలన్న ప్రయత్నం చేస్తున్నారు. మొత్తం మీద ఈసారి మక్తల్‌లో మున్సిపల్ ఎన్నికలు ప్రధాన పార్టీలకు సవాల్‌గా మారాయని చెప్పవచ్చు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ ఆంజనేయులుకు పీహెచ్‌డీ



**పటాన్చెరు, ఫిబ్రవరి4 (జనంసాక్షి) :** ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి పాటంశెట్టి ఆంజనేయులును డాక్టరేట్ వరించింది. 'ఎంచుకున్న ఔషధాల (ఇరినోటెకాన్, సునిటినిబ్) మెరుగైన క్యాన్సర్ నిరోధక సామర్థ్యం కోసం అల్ట్రాసౌండ్-ఆధారిత నానోబబుల్ ఔషధ పంపిణీకి మార్గదర్శనం' అనే అంశంపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ ఆంజనేయులు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆదరించండి..అభివృద్ధి చేస్తా

### 10వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి క్రాంతి కిరణ్



**నర్సాపూర్ (జనంసాక్షి):** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆదరించి గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేస్తానని అభ్యర్థి కాంతి కిరణ్ విజ్ఞప్తి చేశారు 10వ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు బుధవారం ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ10వ వార్డు కౌన్సిలర్ గా వార్డులోని అన్ని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధం గా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి సురేష్ షణ్ముఖ చారి మహమ్మద్ ప్రజలు పాల్గొన్నారు.

## ఆశీర్వదించి గెలిపించండి.. అభివృద్ధి చేస్తా

### 10వ వార్డ్ బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి కండెల రాజు



**నర్సాపూర్ (జనంసాక్షి):** నర్సాపూర్ మున్సిపల్ పరిధిలో ని 10వ వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించినట్లయితే అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కండెల రాజు అన్నారు బుధవారం సందర్భంగా కాండేల రాజు మాట్లాడుతూ పదవ వార్డు పర్యటించి ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు వార్డులు ఎటువంటి సమస్యలున్న తన సహాయ శక్తుల పరిశీలిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నాగరాజు గౌడ్ రింగుల ప్రసాద్ శ్రవణ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నకెరకొమ్ముల గ్రామంలో ఉచిత వైద్య శిభిరం



**కోహెడ ఫిబ్రవరి 04 (జనంసాక్షి):-** మండలంలోని నకెర కొమ్ముల గ్రామంలో బుధవారం సాయి క్రిష్ణ హాస్పిటల్ కోహెడ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు ఉచితంగా బీపి, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా సర్పంచ్ బుర్ర కళ్యాణి - మహేష్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం సాయిక్రిష్ణ హాస్పిటల్ కోహెడ వారు ఉచితంగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని అన్నారు. ఇలాంటి అవకాశాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఉప సర్పంచ్ సిరిగిరి వెంకటేష్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పథకాలను బాకీ కార్డుల రూపంలో అసత్య ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్

- బిఆర్ఎస్, బిజెపి నాయకుల మాయ మాటలు నమ్మొద్దు
- మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి
- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి



**నర్సాపూర్ (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి నాయకుల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు బుధవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో ,ఐదవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మాచునూరి లక్ష్మి రాజు యాదవ్ ను గెలిపించాలని గడపగడప తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు . అంతకుముందు శివాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజల ఉద్దేశించి ఆయన మాట్లాడు తూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. బిఆర్ఎస్, బిజెపి నాయకులు ఓట్ల కోసం వస్తే నర్సాపూర్ అభివృద్ధి కోసం ఏమి చేశా రని మీకు ఎందుకు ఓటు వేయాలని వారిని ప్రశ్నించాలని ఆయన ప్రజలకు సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ప్రస్తుతం జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తేనే నర్సాపూర్ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, మండల అధ్యక్షులు మల్లేష్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, నాయకులు మల్లేష్ యాదవ్, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

### 11వ బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి వినయ్ కుమార్



**నర్సాపూర్ (జనంసాక్షి):** నర్సాపూర్ పట్టణంలోని 11వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తోంట వినయ్ కుమార్ ప్రచారంలో భాగంగా బుధవారం ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డుతో పాటు తెలంగాణలో 10 సంవత్సరాల అభివృద్ధి పనులను పథకాలను ఇంటి ఇంటికి తెల్పడం జరుగుతుంది. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నేతల నిరసన

**జడ్చర్ల, ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదినోత్సవ బ్యానర్లను మున్సిపల్ అధికారులు తొలగించడాన్ని నిరసిస్తూ జడ్చర్ల బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఫిబ్రవరి 3న నిర్వహించిన పుట్టినరోజు వేడుకల విజయవంతాన్ని చూసి ఓర్వలేకనే, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల ఒత్తిడితో అధికారులు ఈ చర్యకు పాల్పడ్డారని నేతలు ఆరోపించారు. మున్సిపల్ యంత్రాంగం అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరించడం మానుకోవాలని, ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను అధికార పార్టీ కక్షపూరిత రాజకీయాల్లో భాగంగానే తొలగించారని వారు ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, కౌన్సిలర్లు ప్రశాంత్ రెడ్డి, చైతన్య, లత, దేవా, నంద కిషోర్ గౌడ్, నాయకులు రామ్మోహన్, పిట్టల మురళి, పర్వత్ రెడ్డి, రఘుపతి రెడ్డి, నరసింహులు, శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్, ప్రనిల్ చందర్, కరాటే శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకం పేదలకు కొండంత అండ

### ఊర్కొండపేట సర్పంచ్ అబ్దుల్ రషీద్



**ఊర్కొండ ఫిబ్రవరి 4, (జనంసాక్షి):** గ్రామాల్లోని పేద కుటుంబాలకు ఉపాధి హామీ పథకం ఒక గొప్ప వరమని, ప్రతి కుటుంబానికి పని కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఊర్కొండపేట సర్పంచ్ అబ్దుల్ రషీద్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామంలో సర్పంచ్ అబ్దుల్ రషీద్, ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు కలిసి ఉపాధి హామీ పథకం పనులను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ జాబ్ కార్డు పొంది, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో అభివృద్ధి పనులతో పాటు కూలీలకు చేతినిండా పని దొరుకుతుందని ఆయన పేర్కొన్నారు. ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు మాట్లాడుతూ, పనుల వద్ద కూలీలకు అవసరమైన కనీస సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని, పనుల్లో పారదర్శకత పాటిస్తూ కూలీలు తమ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇబ్రాహీం, కాలమ్మ,నాయకులు అమర చింతల శ్రీనివాసులు,కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని వినతి పత్రం

**రేవల్లి, ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేసుకొనుటకు గ్రామ పంచాయతీ పరిధిలోని కొంత స్థలం కేటాయించాలని వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలో గల పాలక వర్గ సభ్యులతో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ మహారాజ్ యూత్ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# 12న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

## ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ గద్వాల శాఖ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు



**గద్వాల నడిగడ్డ, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీసులో బుధవారం భోజన విరామ సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలని యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బ్రాంచ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు మాట్లాడుతూ... ప్రభుత్వ రంగ బీమా పరిశ్రమను కాపాడుకునేందుకు,4 లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా ఈనెల 12న దేశవ్యాప్త సాధారణ సమ్మెలో భారీగా పాల్గొనాలని, పది ప్రధాన కేంద్ర ట్రేడ్ యూనియన్లు,అనేక స్వతంత్ర ఫెడరేషన్లు, బీమా,బ్యాంకింగ్ రంగాల సంఘాలతో కూడిన జాయింట్ ప్లాట్‌ఫామ్, కార్మికుల హక్కులపై ప్రభుత్వ దాడికి వ్యతిరేకంగా ఈ నెల 12న దేశవ్యాప్త సాధారణ సమ్మెకు పిలుపు ఇచ్చిందనీ, లేబర్ కోడ్స్‌ను ప్రభుత్వం,దాని మద్దతుదారులైన కార్పొరేట్ మీడియా ప్రగతిశీలం, ఆధునికం,చారిత్రాత్మకం అంటూ ప్రచారం చేస్తున్నా వాస్తవం పూర్తిగా భిన్నంగా ఉందని,ఇవి కార్మికులపై బహిరంగ యుద్ధ ప్రకటనలనీ,ఈజ్ ఆఫ్ లివింగ్ కాదు, కార్పొరేట్ల కోసం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మాత్రమే అనీ ఈ కోడ్స్ కార్మికుడి నిర్వచనాన్ని కుదించి,కోట్ల మందిని చట్ట పరిరక్షణ నుంచి వెలివేస్తాయనీ,ఫిక్స్డ్-టర్మ్ ఉద్యోగాలను చట్టబద్ధం చేసి శాశ్వత ఉద్యోగాలను నాశనం చేస్తాయనీ,హైర్ అండ్ ఫైర్ విధానాన్ని సులభతరం చేసి ఉద్యోగ భద్రతను కూల్చేస్తాయనీ,ట్రేడ్ యూనియన్ల నమోదు ప్రక్రియను క్లిష్టతరం చేసి సంఘటిత శక్తిని అణచివేస్తాయనీ, మహిళల రాత్రి షిఫ్ట్‌లను ముసుగుగా చూపిస్తూ అసలు భద్రతా సమస్యలను పక్కన పెడతాయనీ,శతాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించిన 8 గంటల పనిదినాన్ని 12 గంటలకు నెట్టేస్తాయనీ,కాబట్టి కార్మిక చట్టాలు కార్మిక వర్గం రక్తం, చెమట, త్యాగాలతో సాధించుకున్నవవి, లోపాలు ఉన్నప్పటికీ కనీస రక్షణను అందించాయనీ, ఇప్పుడు ప్రభుత్వం వాటిని పూర్తిగా తుడిచిపెట్టే ప్రయత్నం చేస్తోంది అనీ, ఈ దాడిని తిప్పికొట్టే ఏకైక మార్గం ఐక్య పోరాటం, ఐక్యం పోరాటం విజయంఅని బంగి రంగారావు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు నర్సింగ్, కె .రాఘవేంద్ర, ఉదయ్,డి.రంగయ్య, పద్మావతి,సూరజ్,కృష్ణ చైతన్య,శివశంకర్, మనీష్,లక్ష్మీకాంత్,శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల పట్టణ సమస్యలపై సీపీఐ రాజీలేని పోరాటం

- **సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**
- **11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రామగళ్ల నరేష్ ను గెలిపించండి**
- **సిపిఐ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం**



**చేర్యాల (జనంసాక్షి) :** చేర్యాల మున్సిపాలిటీలో నెలకొన్న ప్రజా సమస్యలపై సీపీఐ రాజీలేని పోరాటం నిర్వహిస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తెలిపారు. విద్యారంగ సమస్యలతో పాటు ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐ 11వ వార్డు అభ్యర్థి రామగళ్ల నరేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బుధవారం సీపీఐ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేర్యాల పట్టణంలో నెలకొన్న అనేక సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు. విద్యార్థి నాయకుడిగా చదువుకున్న వ్యక్తిగా ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉండి బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి రామగళ్ల నరేష్ అని అన్నారు. సిపిఐ ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని అభ్యర్థి గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి రామగళ్ల నరేష్ మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ స్థానిక వార్డుకు చెందిన తాను ప్రభుత్వంతో కొట్లాడి ప్రజలకు సంక్షేమ పథకాలు, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు ఇప్పించేందుకు, నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తానని అన్నారు. కంకి కొడవలి గుర్తుకే అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు నంగి కనకయ్య, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, ముస్త్యాల కనకబాబు, బండయ్య అశ్విని, నంగి సత్తయ్య, గజ్జల సురేందర్, గడ్డి పరమేష్, రాజు, యాదగిరి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

## సర్పంచ్ పోతార బోయిన ఓజాల్ యాదవ్

**నంగునూర్ జనవరి4 (జనంసాక్షి):** విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సర్పంచ్ పోతార బోయిన ఓజాల్ యాదవ్ అన్నారు బుధవారం రోజు మండల పరిధిలోని పాలమాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించి కున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు గా వ్యవహరించి తమ తోటి విద్యార్థులకు విద్యను బోధించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా గుండెలి రిషిత డీఈఓ యుగేందర్ డిప్యూటీ డిఈఓ గా సాహితి ఎంఈఓ గా అక్షయ లతోపాటు విద్యార్థులు ఉపాధ్యాయులుగా పీఈటీగా వ్యవహరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ పోతర బోయిన ఓజాల్ ఉప సర్పంచ్ చంద్రం లతోపాటు వార్డు సభ్యులు పాల్గొని 26 జనవరి సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని నేల్లుట్ల సత్యం పోర్ల రాజులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే తల్లిదండ్రులకు చదువు నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు వస్తుందన్నారు అలాగే 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు అనంతరం పాఠశాల సిబ్బంది సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ప్రభాకర్ రావు ఉపాధ్యాయులు మహబూబ్ అలీ రమణారెడ్డి పార్థసారథి నాగరాజు హరికృష్ణ మురళీధర్ రెడ్డి యాదయ్య యాదమ్మ రాజు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.




# పులి మామిడి మమతకు వార్డు ప్రజల బ్రహ్మరథం

## ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి



**సదాశివాపేట, ఫిబ్రవరి 04 (జనంసాక్షి):** 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులి మామిడి మమత రాజుకు వార్డు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. బుధవారం సదాశివపేట పట్టణంలోని 12 వవార్డులో భారీ సంఖ్యలో పులిమామిడి రాజు అభిమానులు గడప గడప తిరుగుతూ ప్రతి ఓటరును ఆకర్షిస్తూ కరపత్రాన్ని పంచుతూ 12 వ వార్డు అభ్యర్థి పులిమామిడి మమత రాజు, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి మామిడి రాజు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం బిఆర్ ఎస్ పార్టీని ప్రజలు విశ్వసించడం లేదని ఆయన అన్నారు. సదాశివపేట 12వ వార్డులో అన్ని మౌలిక వసతులు కల్పించే బాధ్యత తనదేనన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా పులిమామిడి రాజు తెలిపారు. కార్యక్రమంలో 12వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. అదేవిధంగా 12వ,వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వడ్ల బింబాధర్ చారీ, బక్కప్ప, ఫయాజ్, మొయిజ్, రియాజ్, షకీల్, సురేష్, పి.ఎం.ఆర్ యువసేన నాయకులు మాణి క్యం, సంగమేష్, సోమ శంకర్,ఖరీం, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# పట్టణాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

## కాంగ్రెస్ అభ్యర్థి రేణుక శ్రీనివాస్ గౌడ్



**సదాశివపేట ఫిబ్రవరి 4(జనంసాక్షి):** పట్టణాల అభివృద్ధి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎనిమిదో వాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేణుక శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ చెయ్యి గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థి రేణుక శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, పట్టణాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో భారీ ఎత్తున నిధులు మంజూరు చేయించి వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నిధులతో వార్డుల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ

## స్థలం విరాళంగా ఇచ్చిన పెద్దిరెడ్డి రాజవర్ధన్ రెడ్డి



**రేవల్లి, ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** రేవల్లి మండలంలోని శానాయిపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామ పంచాయతీ నిర్మాణం కోసం గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి రాజవర్ధన్ రెడ్డి 02 గుంటల భూమి విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు స్థల దాత రాజవర్ధన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శానాయిపల్లి గ్రామ సర్పంచ్ మేకల కృష్ణయ్య, డిప్యూటీ సర్పంచ్ మండ్ల రాధ, పంచాయతీ రాజ్ ఏఈ, ఎంపీటీవో కీర్తన, కాంగ్రెస్ కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, బిజెపి పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల

## బలోపేతానికి విశేష కృషి



**హత్నూర ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** స్వయం సహాయక సంఘాల బలోపేతానికి విశేష కృషి చేయాలని ఎపిఎం రాజశేఖర్ సూచించారు. మండలంలోని ఇందిరా క్రాంతి కార్యాలయంలో బుధవారం మహిళా సమాఖ్య (సిఆర్పి) కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ రేణుక,సుధారాణిలు గ్రామైక్య సంఘం అధ్యక్షులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతం, బ్యాంకు లావాదేవీలు,పొదుపు,చిన్నతరహా వ్యాపారాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేసేందుకు మూలమైన మహిళా సంఘాలు సమర్ధవంతంగా పనిచేసేలా చూడాలని వారు సూచించారు.కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి,సీసీలు మహేష్, పాల్గొన్నారు.

## పిల్లలపై తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలి

ఎస్ఐ శ్రీధర్ రెడ్డి



**హత్నూర, ఫిబ్రవరి 4(జనంసాక్షి):** యువత చెడు వ్యసనాల బారిన పడకుండా వారి తల్లిదండ్రులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ శ్రీధర్ రెడ్డి సూచించారు.స్థానిక పోలీస్ స్టేషన్ లో బుధవారం ఆన్ లైన్ మోసాలు ,రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.రోజురోజుకు ఆన్ లైన్ మోసాలు పెరిగిపోతున్నాయని వారన్నారు.ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్ ,గేమ్స్ లాంటి యాప్ ల ద్వారా వస్తున్న మోసపూరితమైన ప్రకటనలకు ఆకర్షితులైన యువత పెడదోవ పడుతూ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నారని వారు చెప్పారు.ఫేక్ ఐడి లు సృష్టిస్తూ సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని వారి ఉచ్చులో పడిన యువత జీవితాలు చిద్రం చేసుకుంటున్నారని వారు తెలిపారు.అదే కాకుండా ఎటువంటి భద్రతలు తీసుకోకుండా ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడి మృతి ఒడికి చేరుతున్నారని వారు చెప్పారు.తమ పిల్లల నడవడికపై వారి తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు.

## కబడ్డీ జట్టు సభ్యులకు క్రీడా దుస్తుల పంపిణి




తూప్రాన్ ఫిబ్రవరి 3 (జనంసాక్షి): సీఎం కప్ మనోహరాబాద్ మండల స్థాయి కబడ్డీ పోటీలలో విజేత గా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన గౌతోజిగూడ కబడ్డీ జట్టు సభ్యులకు జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు పంచమి రేణుకుమార్ తన స్వంత నిధులతో క్రీడా దుస్తులను అందచేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలలో విజయం సాధించి గౌతోజిగూడ పేరు ను నిలబెట్టాలని జట్టు సభ్యులకు సూచించారు. గ్రామంలోని యువత కు క్రీడా అభివృద్ధి కి ఎల్లపుడు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు, వార్డు సభ్యులు, నాయకులు ఆనంద్, తలారి నర్సింలు, సుదర్శన్,శేఖర్,వంశీ,అనిల్,రాజు,స్వామి,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇకనుండి.."ఫర్టి లైజర్ యాప్" ద్వారానే యూరియా పంపిణీ

### న్యాల్‌కల్‌లోని డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రంలో కొనసాగుతున్న యూరియా పంపిణీ

### మండల వ్యవసాయాధికారి అభినాష్ వర్మ



**న్యాల్ కల్, ఫిబ్రవరి 4, (జనంసాక్షి) :** రైతులకు యూరియా కొరత లేకుండా చేయడం, అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం.. "ఫర్టి లైజర్ యాప్" ను ఆవిష్కరించిందని మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు స్థానిక మండల రైతాంగానికి యూరియా పంపిణీ చేసేందుకు న్యాల్ కల్ లోని డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రభి సీజన్‌కు గాను రైతులు.. "ఫర్టి లైజర్ యాప్"ను డౌన్లోడ్ చేసుకోవాలని, సందేహాలను నివృత్తి చేసుకునేందుకు రైతులు వారి క్లస్టర్ పరిధిలోని రైతు సేవా కేంద్రాలకు వెళ్లి వ్యవసాయ విస్తీర్ణ (ఏఈఓ) అధికారులను నేరుగా సంప్రదించాలని ఏవో సూచించారు. ఈ మేరకు మండల రైతాంగానికి దాదాపు 500 యూరియా బస్తాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.

## ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడికి నియామక పత్రం అందజేత



**న్యాల్ కల్, ఫిబ్రవరి 04, (జనంసాక్షి) :** న్యాల్ కల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన సక్కులాల్ రాథోడ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన పార్టీ ఎస్టీ సెల్ కార్యవర్గం సమావేశంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు, సంగారెడ్డి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. నియామక పత్రాన్ని అందజేయడం పట్ల మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ కోసం నిరంతరం కృషి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారతీయ బంజారా సేవా సమితి సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, శివాజీ రాథోడ్, గోపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

## మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సర్పంచ్, అధికారులకు ఘనంగా సన్మానం



**వెల్దండ ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :** వెల్దండ మండల మాదిగల ఐక్య వేదిక నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన దూళ్ళ సామేల్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, తహసీల్దార్ కార్తీక్ కుమార్, ఉప తహసిల్దార్ మహమ్మద్ అలీ లను ఐక్యవేదిక కార్య వర్గం మర్యా దపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ప్రధాన కార్యదర్శి మంగల్ శెట్టి మల్లేష్, మాజీ జెడ్పిటిసి రాము లమ్మ జంగయ్య, మాజీ సర్పంచ్ గుద్దటి అరుణ ప్రభాకర్, వ్యవస్థాపక అధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి శేఖర్, మాజీ ప్రధాన కార్యదర్శి తలారి జంగయ్య, కొమ్ము అంజయ్య, పోలే అశోక్, ముదిగొండ రమేష్, మీసాల రాజు, మీడియా కన్వీనర్ దండు జగన్, మాజీ కార్యదర్శి దుబ్బల భాస్కర్, ప్రచార కార్యదర్శి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, గడుసు పెంటయ్య, తాండ్ర బాలు, ఈదులపల్లి ప్రకాష్, దూల జంగయ్య, సూగూరి సాయి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్ పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయి

- సర్పంచ్ బందెల సుజాత: కిషన్
- ఏఎంసీ చైర్ పర్సన్ బోయిని నిర్మల: జయరాజు

**కోహెడ ఫిబ్రవరి 04 (జనంసాక్షి):-** మండల కేంద్రం లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో జరిగిన సి ఎం కప్ క్రీడల లో భాగంగా మండల స్థాయి పోటీలను బుధవారం కోహెడ సర్పంచ్ బందెల సుజాత - కిషన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిని నిర్మల- జయరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని వారు అన్నారు.గ్రామీణ స్థాయిలో నుండి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎదిగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణయ్య, ఎంఈవో పద్మయ్య అలాగే రెసిడెన్షియల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయు, కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య , మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు బానోతు లింగం, అట్ల శ్రీనివాసన్, సరిత -రామచంద్రశీ, పోలు శ్రీనివాస్,బత్తుల రాములు, మాజీ సర్పంచ్ చెట్టి సుధాకర్, మార్కెట్ డైరెక్టర్ యాదగిరి, ఉప సర్పంచ్ ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీనాథ్ మహర్షి, వార్డ్ సభ్యులు, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఉపాద్యాయ సిబ్బంది వివిధ గ్రామాల నుండి పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన స్కూల్ విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష

వెల్దండ ఎస్సై - కురుమూర్తి



**వెల్దండ ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :** వెల్దండ పోలీసు వారు ఎన్ఫోర్స్మెంట్ విధులలో భాగంగా వెల్దండ పోలీస్ స్టేషన్ ముందర నేషనల్ హైవే పై వాహనాలు తనిఖీ చేయుచుండగా వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామానికి చెందిన గోరటి శివ శంకర్ రామ కృష్ణయ్య, వయసు 27 సంవత్సరాలు అను వ్యక్తి మద్యం సేవించి వాహనము నడుపుతూ రాగా అతనిని వెల్దండ పోలీసు వారు ఆపి టెస్ట్ చేయగా అతను డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో దొరికినాడు, అనంతరం ఈ వ్యక్తిని ఈరోజు అనగా 04-02-2026 రోజున కల్వకుర్తి జీఖీజవీ కోర్టు నందు ప్రవేశపెట్టగా గౌరవ జడ్జి జాడ కావ్య గారు అతనికి 2 రోజులు సాధారణ జైలు శిక్ష మరియు 600/- రూపాయలు జరిమానా విధించినారని వెల్దండ ఎస్ఐ కురుమూర్తి గారు తెలిపినారు.

## మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిన ఉప్పల ట్రస్ట్



**వెల్దండ ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :** వెల్దండ మండలంలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన కాలే పెద్ద జంగయ్య అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుని కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 3 వేలు, గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య రూ. 2 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ కాలే లక్ష్మమ్మ వెంకటయ్య, కానీ తిరుపతయ్య, మల్లయ్య, తిరుపతి, శ్రీశైలం, జంగయ్య, విజేందర్, సురేష్, శంకర్, రామస్వామి, జంగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన మార్కెట్ డైరెక్టర్



**వెల్దండ ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర క్రీడలు , యువజన సంఘం శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని చెర్కూర్ గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్క రాజశేఖర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆమనగల్ పట్టణానికి వచ్చిన సందర్భంగా మంత్రిని కలిసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి

- ఈ నెల12న జరిగే దేశవ్యాప్తంగా జయప్రదం చేయండి
- సిఐటియు జిల్లా నాయకులు నర్సింహారెడ్డి పిలుపు




**అమీన్పూర్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** స్వాతంత్రానికి పూర్వమే కార్మిక వర్గం అనేక పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను, చట్టాలను కాలరాస్తూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సిఐటియు జిల్లా నాయకులు నాయిని నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, కాంట్రాక్టు వ్యవస్థలను రద్దు చేయాలని, పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ఈ నెల 12న జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బుధవారం రామచంద్రాపురం ఈఎస్ఐ హాస్పిటల్ లో సమ్మె నోటీసు అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మారుస్తూ పెట్టుబడిదారులకు అనుగుణంగా లేబర్ కోడ్స్ తేవడం జరిగిందని అన్నారు. లేబర్ కోడ్స్ వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని, పెట్టుబడిదారులు కార్మికులను మరింత దోపిడీ చేయడం జరుగుతుందని అన్నారు. కార్మిక చట్టాలు ఉన్న అమలు చేయని పెట్టుబడిదారులు ఇప్పుడు ఆ చట్టాలను తొలగించడం వల్ల మరింత దోపిడీ చేసే అవకాశం ఉందని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెరగకపోవడంతో కార్మికులు, కష్టజీవులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కార్మికులు నుండి దూపిడికి గురవుతూనే ఉన్నారని ఆవేదన చెందారు. కార్మికులను, కష్టజీవులను కాపాడాల్సిన ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తూ కార్మికులను నిలువు దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం మరోసారి ఆలోచన చేసి కార్మిక చట్టాల్ని పునరుద్ధరణ చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు సురేష్, లోకనాథ్, సంతోష, లక్ష్మి, సోనీ, భాగ్యమ్మ కార్మికులు పాల్గొన్నారు.

## 19వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

### చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి
### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్లూరి రోజా నాగరాజ్ గౌడ్



**సదాశివపేట ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** 19వ వార్డు ప్రజలు తనను దీవించి గెలిపిస్తే వార్డును మరింత అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్లూరి రోజా నాగరాజ్ గౌడ్ అన్నారు. బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లకు చేతి గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను గెలిపిస్తే వార్డు అభివృద్ధితో పాటు పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఆరు గ్యారెంటీలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను దోపిడీ చేయడమే తప్ప, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేక అప్పుల పాలు చేసి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరంలోనే అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మాజీ కౌన్సిలర్ పట్లూరి నాగరాజుగౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ,నాయకులు లాల్ బాద్ సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నిధులు రావటం పట్ల హర్షం



**కోహెడ ఫిబ్రవరి 04,(జనంసాక్షి):**-కోహెడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం 1 కోటి 61 లక్షలు మంజూరు రావటం పట్ల కోహెడ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిని నిర్మల-జయరాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ధన్యవాదాలు తెలిపారు. కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం 1 కోటి 61 లక్షల రూపాయలను మంజూరు చేసినట్టు తెలిపారు. నిధులు మంజూరు పట్ల మండల కాంగ్రెస్ నాయకులు,మండల రైతులు, హర్షం వ్యక్తం చేశారు.

## మహిళ మెడలోంచి బంగారు గొలుసును ఎత్తుకెళ్లిన దొంగ



**చేర్యాల ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :** చేర్యాల మండలంలోని చుంచన్న కోట గ్రామంలో బుధవారం ఓ మహిళ మెడలో ఉన్న గొలుసును దొంగ లించిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం చుంచన్నకోట గ్రామానికి చెందిన మంద గాలమ్మ (60) వృద్ధురాలు ఇంట్లో ఉండగా గుర్తు తెలియని వ్యక్తి తమ ఇంటికి వచ్చి దాహం వేస్తుంది నీళ్లు ఇవ్వమ్మా అని అడగగా అట్టి వ్యక్తికి త్రాగు నీరు ఇవ్వగానే మహిళా మేడలో ఉన్న 2.5 రెండున్నరతులాల బంగారు పుస్తెలా గొలుసును తెంపుకుని ద్విచక్ర వాహనంపై పరారైనట్లు తెలిపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

## పాఠశాలలో అనుమతి లేకుండా చెట్టు నరికివేత

**రేగోడ్, (జనంసాక్షి):** ఎలాంటి అనుమతి లేకుండానే రేగోడు మండలం లోని ప్యారారం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న చెట్టును గుర్తు తెలియని వ్యక్తులు నరికి తరలించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబందిత శాఖ అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

## మట్టి తరలిస్తున్న ఆరు లారీలు ఒక హిటాచి స్వాధీనం



**తూప్రాన్ ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** మనోహరాబాద్ కేంద్రం శివారులోని తుమ్మకుంట ప్రాంతం నుండి యదేచ్చగా కొందరు అక్రమార్కులు విచ్చల విడిగా వాల్టా చట్టానికి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ లక్షలు సొమ్ము చేసుకుంటున్న రు, రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇష్టను సారంగా మట్టి తవ్వకాలు చేస్తున్నారనే పక్కా సమాచారంతో సీఐ రంగా కృష్ణ తన సిబ్బందితో కలిసి 6 టిప్పర్ లారీలు, 1 హిటాచి ని పట్టుకొని సిజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించినట్లు సిఐ రంగకృష్ణ తెలిపారు, అక్రమం గా మట్టి తవ్వకాలు చేపట్టిన వాహన డ్రైవర్లపై, వాహన యజమానులపై కేసులు నమోదు చేసిన పోలీసులు, భూగర్భ జలాలు అట్టడుగున చేరి వ్యవసాయదారులకు నష్టం చేకూరే విధంగా ప్రభుత్వం నుంచి అనుమ తులు లేకుండా రాత్రులు టిప్పర్ లారీలలో మొరం మట్టి తవ్వకాలు చేస్తూ రవాణా చేస్తున్నారు, అందువల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం చేకూరుతుంది, నిజాయితీగా పనిచేసే అధికారులు కొందరైతే, దీనికి కొందరు అధికారులు మట్టి దందా చేసే దళారులకు వత్తాసు పలుకు తున్నారని పలువురు వాపోయారు.

## ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషిచేస్తా

### బిఆర్ఎస్ అభ్యర్థి సాతాని శ్రీశైలం



**సదాశివపేట ఫిబ్రవరి 4 (జనంసాక్షి):**వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని బిఆర్ఎస్ 10వ వార్డు అభ్యర్థి సాతాని శ్రీశైలం అన్నారు. బుధవారం బిఆర్ఎస్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థి సాతాని శ్రీశైలం మాట్లాడుతూ వార్డు ప్రజలు తనని ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధితో పాటు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి తనవంతు నిస్వార్థ సేవలు అందిస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తి విఫలమైందని, కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును ప్రజలకు అందజేసి కాంగ్రెస్ మోసాలను ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు.స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, వార్డును మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి , పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనజాతరకు .. దిశా నిర్దేశం



**పాపన్నపేట, ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో ఫిబ్రవరి 15 నుండి 17 వరకు జరిగే మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు ఆదేశించారు. బుధవారం వనదుర్గా క్షేత్రంలో జిల్లా యంత్రాంగంతో కలిసి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఏడుపాయల హరిత హోటల్ లో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సూదూర ప్రాంతాల నుండి తరలి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. 829 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు,150 మంది గజ ఈతగాళ్లు,300 మంది వైద్య సిబ్బంది,ఆర్టీసీ,పంచాయతీ శాఖ, భగీరథ,ఎక్సైజ్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్,ఎస్పీ శ్రీనివాస రావు,మెదక్ ఆర్డీవో రమాదేవి,డిఎస్పీ ప్రసన్న కుమార్, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ నాయకుల చేరికలు

**సదాశివపేట ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** పట్టణంలోనీ 24వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వసీం బుధవారం తన అనుచరులతో కలిసి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు కలీం పటేల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తా

### ఆశీర్వదించి గెలిపించండి.. బిఆర్ఎస్ అభ్యర్థి బరాడి రేణుక శివ



**సదాశివపేట ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తనని ఆశీర్వదించి గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి బరాడి రేణుక శివ తెలిపారు. బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లకు కారు గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు విఫలమైందని గుర్తు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును ఇంటింటికి పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. వార్డు ప్రజలు ఈ విషయాన్ని గమనించి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు,పాల్గొన్నారు.

## దీవించి గెలిపిస్తే... సేవకురాలుగా పనిచేస్తా

### ఇండిపెండెంట్ అభ్యర్థి గారెల గౌరీదేవి తుల్జారాం బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని.. విజ్ఞప్తి



**సదాశివపేట ఫిబ్రవరి 4(జనంసాక్షి):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వార్డు ప్రజలు తనను దీవించి గెలిపిస్తే 5 సంవత్సరాల పాటు వార్డు ప్రజలకు ఒక సేవకురాలుగా పనిచేస్తానని 22 వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి గారెల గౌరీదేవి తుల్జారాం అన్నారు. బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లకు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు . జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుపై ఓటు వేసి తనని భారీ మెజార్టీతో గెలిపించాలనీ కోరారు. వార్డు అభివృద్ధినీ సొంత నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. ముఖ్యంగా వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తా

**బిఆర్ఎస్ అభ్యర్థి చీల మానస**



**సదాశివపేట ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహాయ సహకారాలతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ 12వ వార్డు అభ్యర్థి చీల మానస అన్నారు. బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాటల గారడితో ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసే భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు .

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కష్టాల పాలవుతాం





- మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయం
- మెదక్‌లో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం
- బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** గత ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేసి కష్టాలు తెచ్చుకున్నామని, మున్సిపల్ ఎన్నికల్లో ఆ తప్పిదం చేయకుండా బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మెదక్ మున్సిపల్ పరిధిలోని 1,2,3,4 వార్డులో అభ్యర్థులు చెప్యాల. రాజవ్వ సంజీవ్, ఎరుకల. ఎల్లయ్య,కొట్టాల.లలితమ్మ విశ్వం, ధర్మశెట్టి. స్వరూపలతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ రైతులకు ఎరువులు సకాలంలో అందజేస్తూ ఇబ్బందులు లేకుండా చూసారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూరియా కోసం రైతులు బారులు తిరు తున్నారని చెప్పారు. మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి నీరు సరఫరా చేసి మహిళల ఇబ్బందులను తీర్చాలని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయ ంలో నీటి సమస్య తీవ్రంగా ఉన్న పట్టించుకునేవారు లేకుండా పోయారని ఆరోపించారు. కాంగ్రెస్ ఎన్నిక ల్లో ఇచ్చిన 420 హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను నేడు ప్రజలు గుర్తు చేసుకుంటూ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేస్తామని అంటున్నారని వెల్లడించారు. ఏ ఇంటికి వెళ్లినా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు రూ.2 వేల పింఛన్లు రూ.4 వేలు చేస్తానని ఇవ్వలేదని, ఇండ్లు ఇస్తామని ఇవ్వలేదని, స్కూటీలు రాలేదని, తులం బంగారం ఇవ్వలేదని, మహిళలకు రూ.2,500 ఇస్తామని ఇవ్వలేదని,రూ.5 లక్షల విద్యా గ్యారెంటీ ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి రాలేదని ప్రజలు అంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పి, ప్రజలను మోసం చేసి, మభ్యపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖచ్చితంగా ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని తెలిపారు. ఎమ్మెల్యే సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నామని, అనాధలను ఆదుకుం టున్నామని ప్రచారం చేశారని , అభి వృద్ధి ఎక్కడ జరిగింది, ఎవరిని ఆదుకున్నారని ప్రశ్నించారు. కేసులు పెడతామని భయభ్రాంతులకు కూ డా చేస్తే ఇక్కడ భయపడే వారు ఎవరు లేరని చెప్పా రు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్తు ఉపాధ్య క్షురాలు యం. లావణ్య రెడ్డి,మాజీ కౌన్సిలర్లు కొట్టా ల. విశ్వం,భీమారి. కిషోర్,వార్డ్ ఇంచార్జిలు హవేలి ఘనాపూర్ సర్పంచ్ మ్యాకల.సాయిలు,ఉప్ప సర్పంచ్ వడ్ల రాజు,వార్డు ఇంచార్జు సుదర్శన్, రవీం దర్, మోహన్ నాయక్, శ్రీహరి,పట్టణ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .



## కారు..ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



**హత్నూర (జనంసాక్షి):** కారు..ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలైన ఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగాపూర్ గ్రామ శివారులో మంగళవారం రాత్రి జరిగింది. విశ్వసనీయ సమాచారం మేరకు ఎపి09 సిపి 3663 అనే నెంబర్గల కారు,టీఎస్ 15ఇవి88 96 నెంబర్ ద్విచక్ర వాహనం పరస్పరం ఢీకొనడంతో బైక్ పై వెళ్తున్న ఇద్దరు యువకులకు తీవ్ర గాయా లయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

## బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

**23వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా.. ముగుటి ప్రియాంక తులసి**

**సదాశివపేట ఫిబ్రవరి 4(జనంసాక్షి):** పట్టణాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని 23వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి ముగుటి ప్రియాంక తులసి అన్నారు. బుధవారం వార్డులో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థి ముగుటి ప్రియాంక తులసి మాట్లాడుతూ వార్డు ప్రజలు ఒక్కసారి అవకాశం కల్పిస్తే ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా వార్డులో మౌలిక వసతుల కల్పనకు స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఇంద్ర మోహన్ గౌడ్,వార్డు ఇంచార్జి సంతోష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు చిక్కుల మల్లేశం, అర్జున్ గౌడ్, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## నర్సాపూర్ మున్సిపాలిటీ రూపు రేఖలు మారుస్తాం

### అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు పని చేయాలి కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



**నర్సాపూర్ (జనంసాక్షి):** నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కార్మిక శాఖ మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ నర్సాపూర్ రూపురేఖలు మారాలంటే కాంగ్రెస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించి నర్సాపూర్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేలు అన్నారు . అందరూ అభ్యర్థుల గెలుపున కోసం కృషి చేయాలన్నారు. అభ్యర్థులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల కడుపులో తలపెట్టి ఓటు అడగాలని సూచించారు నర్సాపూర్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తే తను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. అనంతరం ఎన్జీవో కాలనీలో రెండు, మూడు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ,కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, కౌన్సిలర్ అభ్యర్థులు పైడి శ్రీధర్ గుప్తా, సుధీర్ గౌడ్, దావుద్ తదితరులు ఉన్నారు.

## నేడే ప్రథమ వార్షికోత్సవం



**పాపన్నపేట, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** మండల కేంద్రం పాపన్నపేట లోని శ్రీ ప్రసన్నాం జనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం గురువారం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గణపతి పూజ,సింధూర పూజ,అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకోవాలన్నారు.

## మీసేవ కేంద్రంలో ప్రభుత్వ నిధుల దుర్వినియోగం

### మీసేవ ఆపరేటర్ పై కేసు నమోదు



**ఊర్కొండ ఫిబ్రవరి 4, (జనంసాక్షి) :** ఉర్కొండ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పట్టా భూముల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ లావాదేవీల ధృవీకరణ సమయంలో తీవ్రమైన ఆర్థిక అవకతవకలు జరిగాయని ప్రభుత్వ నిధులు దుర్వినియోగం పై ఊరుకొండ తాహసిల్దార్ యూసుఫ్ అలీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఉర్కొండ ఎస్సై కృష్ణదేవ తెలియజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆదేశానుసారం ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ ప్రక్రియలో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అయ్యాయనీ,రిజిస్ట్రేషన్ పత్రాలు, ఈ-చలాన్లు, బీసీ/పే ఆర్డర్లు ,ఎస్బిఐ ఈ పే వివరాల పరిశీలనలో ప్రభుత్వ ఖజానాకు చెల్లించాల్సిన 4,78,388/- లో 40,053/- మాత్రమే జమ చేయబడ్డాయని. భూ-భారతీ సాఫ్ట్‌వేర్ , ఎలక్ట్రానిక్ పరికరాల్లోని సాంకేతిక లోపాలను ఉపయోగించుకుని 4,38,335/- మొత్తాన్ని దుర్వినియోగం చేసినట్లు ఉర్కొండలోని శ్రీ చిలుకూరి బాలాజీ మీ సేవా కేంద్రంలోని మీ సేవా ఆపరేటర్ కమ్మల్లా శివ కుమార్ ఈ అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఆయన ఎస్ టి ఏ వసూలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.బదిలీ సుంకం, రిజిస్ట్రేషన్ ఫీజు , యూజర్ ఛార్జీలు చెల్లించినప్పటికీ పూర్తి మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లించ లేదనిఈ చట్టం నేరపూరిత విశ్వాస ఉల్లం ఘన, మోసం , ప్రజా నిధుల దుర్వినియోగం కిందకు వస్తుం దనీ, చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణదేవ తెలిపారు.

## ప్రజల సమస్యలను నా సమస్యగా తీసుకుని పరిష్కరిస్తా : పొన్న రాజేందర్ రెడ్డి



**సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 03 (జనంసాక్షి):** సంగారెడ్డి పట్టణంలోని 12వ వార్డులో ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి పొన్న రాజేందర్ రెడ్డి దూసుకుపోతున్నారు. గడప గడపకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వార్డు సమస్యలను నేరుగా తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు."చెట్టు నీడ కావాలంటే వేరుకు నీళ్లు పోయాలి" అన్న నానుడిని గుర్తు చేస్తూ, అభివృద్ధి జరగాలంటే సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ప్రజల సమ స్యలను తన బాధ్యతగా తీసుకుని పరిష్కారం కోసం నిరంతరం పోరాడతా నని హామీ ఇచ్చారు. మాటలకన్నా పనితోనే తనను తాను నిరూపించు కుంటానని, వార్డును అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని పొన్న రాజేందర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మున్నూరు ఆంజనేయులు, పద్మారావు దేవేందర్, ఇంతియాజ్, మనోహర్ రెడ్డి నాయకులు, యువకులు కాలనీ వాసులు ఉన్నారు.

## శ్రీరంగాపూర్‌లో శివస్వాముల శోభయాత్ర; ఎస్సై హిమబిందుకు వినతి పత్రం అందజేత.

**శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఈరోజు (ఫిబ్రవరి 4, 2026) సాయంత్రం 4 గంటలకు శివస్వాముల ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ శోభయాత్రకు, అలాగే ఈ నెల 8వ తేదీ (ఆదివారం) జరిగే శివస్వాముల ఇరుముడి కార్యక్రమానికి శ్రీ ఆది బసవేశ్వర స్వామి ఆలయ కమిటీసర్వం సిద్ధం చేసింది. ఈ కార్యక్రమాలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు శ్రీరంగాపూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ హిమబిందు గారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా ఇరుముడి సమయంలో వెంకటాపురం గ్రామం నుండి శ్రీరంగాపూర్ వైపు వచ్చే వాహనాలను మళ్లించి దారి మళ్లించాలని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సహకరించాలని ఎస్సై హిమబిందు ని ఆది బసవేశ్వర దేవాలయ కమిటీ వారు కోరారు.

## లక్ష్మీపూర్‌లో ఘనంగా బీరప్ప జాతర ఉత్సవాలు



**నారాయణపేట ఫిబ్రవరి 4( జనంసాక్షి):** నారాయణపేట మండలం, లక్ష్మీపూర్ లో బీరప్ప జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి . ఐదేళ్లకు ఒకసారి నిర్వహించే జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం బీరప్ప ఆలయం నుంచి పెద్ద బోనంకుండతో ఊరేగింపుగా గ్రామ పురవీధుల గుండా బయలుదేరి గ్రామ శివారులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఎల్లమ్మ తల్లి సన్నిధికి చేరుకున్నారు. ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామనికి చెందినవారు తమ తమ బంధువులకు కొత్త బట్టలతో ఒడి బియ్యం పోశారు. అనంతరం ఒకరికొకరు బండారు (పసుపు) చల్లుకొని పెద్దల ఆశీస్సులు పొందారు. హైదరాబాద్, బెంగుళూరు, ముంబయి తదితర దూర ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మమత సాయి, ఉపసర్పంచ్ ఉమా సిద్దప్ప , మాదాసి కురవ జిల్లా అధ్యక్షులు వెంకటప్ప, మక్తల్ నియోజకవర్గ మాదాసి కురవ అధ్యక్షులు అంజిలప్ప, బీమరాజు, పూజారి బాలప్ప, మహిళలు, చిన్నారులు, పాల్గొన్నారు.

## తేనెటీగల పెంపకంపై రైతులకుఅవగాహన



**మల్దకల్ ఫిబ్రవరి 4(జనంసాక్షి):** మండల పరిధిలోని శేషంపల్లి గ్రామంలో బుధవారం వర్షాధార ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఉద్యాన,పట్టు పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో రైతులకు తేనెటీగల పెంపకంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి అక్బర్ అలీ మాట్లాడుతూ కూరగాయలు సాగులో మెలకువలు కొత్త పద్ధతులు పాటిస్తూ పెంచడంలోఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఒక రైతుకు రెండు తేనెటీగల బాక్సులు ఇవ్వడం జరుగుతుందని,తేనెటీగల ద్వారా పంట దిగుబడి తేనే విక్రయం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చు అని ఆయన అన్నారు.వ్యవసాయంతో తేనెటీగల ద్వారా దిగుబడి పెరుగుతుందని గింజలు శాతం పెరిగి పంట నాణ్యత మెరుగు పడుతుందన్నారు. దిగుబడి 20 నుంచి 40% వరకు పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన పట్టు పరిశ్రమ ఆఫీసర్ రాజశేఖర్,ఐజ హార్టికల్చర్ అధికారి రాజశేఖర్, మహేష్ కుమార్,ఫీల్డ్ ఆఫీసర్ మెగారెడ్డి, శివకుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సుదీర్ఘ అనుభవం

**మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి**

**పెబ్బేరు ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** ప్రజా సమస్యలపై సుదీర్ఘ అనుభవం ఉందని, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి పరిచయం చేశారు.. బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.పార్టీ బలపరిచిన అభ్యర్థుల వివరాలను వెల్లడించారు. పెబ్బేరు మున్సిపల్ ఎన్నికల్లో ఏఐఎఫ్బీ పార్టీ తరఫున 6 మంది పోరులో తలపడనున్నారని తెలిపారు. 4వ వార్డు జయశ్రీ, 5వ వార్డు శ్యామలమ్మ, 7వ వార్డు సురేష్, 8వ వార్డుకు గౌని బుచ్చా రెడ్డి, 11వ వార్డు ఫరీదా బేగం, 12వ వార్డు మేకల సుమతి బరిలో ఉన్నట్లు తెలిపారు. స్వాతంత్ర సమరయోధులు సుభాష్ చంద్రబోస్ ఆదర్శంగా పార్టీ స్థాపించారని గుర్తు చేశారు. మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్న కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు దుర్గమ్మ తల్లి వాహనమైన సింహం గుర్తు తమకు రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.




## క్రీడల్లో ఘన విజయం సాధించిన ఆకునూరు విద్యార్థులు

### అభినందించిన సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు



**చేర్యాల ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామ ఉన్నత పాఠశా ల విద్యార్థులు 30, 31 జనవరి నెలలో మండల స్థాయిలో జరిగిన సీఎం కప్ క్రీడా పోటీల్లో వాలీబాల్, కబడ్డీ గర్ల్స్ ఫస్ట్ ప్లేస్, ఖో.ఖో, కబడ్డీ బాయ్స్ ఫస్ట్ ప్లేస్, అండర్ 16 పందెం పరుగు పందెంలో 100 మీటర్ల గర్ల్స్ ఫస్ట్ ప్రైస్ సృజన 100 మీటర్స్ గర్ల్స్ సెకండ్ ప్లేస్ నజియా 200 మీటర్స్ గర్ల్స్ ఫస్ట్ ప్రైస్ నజియా 400 మీటర్స్ గర్ల్స్ సెకండ్ ప్లేస్ సృజన అండర్ 14- 100 మీటర్లు గర్ల్స్ థర్డ్ ప్లేస్, సరినా, 200 మీటర్స్ బాయ్స్ సెకండ్ ప్లేస్, కరీం విద్యార్థులు ప్రతిభ చూపి విజయం సాధించిన ఆకునూర్ గ్రామానికి చెందిన జడ్పీ హెచ్ఎస్ విద్యార్థులను ఆకునూర్ గ్రామ సర్పంచ్ కొమ్ము రవి, ప్రధానోపాధ్యాయులు శనిగరం వీరస్వామి బుధవారం బహుమ తులు అందజేసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. విజేతలకు శుభాకాంక్షలు తెలియ జేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామ పంచాయతీ, పాఠశాల తరఫున అవసరమైన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని భరోసా ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సైదా బేగం, ఉప-సర్పంచ్ పల్లవి భాస్కర్,మెంబర్సుర అనితసంపత్, పీఈటీ ఎం.కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 16వ వార్డులో దూసుకుపోతున్న కమలం

### ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిజెపి జిల్లా నాయకులు



**తూప్రాన్ ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** తూప్రాన్ మున్సిపల్ 16వ వార్డు అభ్యర్థి కంటాయపాలెం నవ్య ను గెలిపించాలని బిజెపి జిల్లా నాయకులు తెలిపారు తూప్రాన్ లో మున్సిపల్ ఎన్నికలలో 16వ వాడి నుంచి పోటీ చేస్తున్న నవ్యశ్రీ నీ గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కమలం పువ్వు గుర్తు. ప్రచారాన్ని వేగవంతం చేశారు. ప్రచార రథంతో బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు... 16వ వార్డు అభ్యర్థి నవ్య శ్రీ, జిల్లా నాయకులు మున్సిపల్ కన్వీనర్ నత్తి మల్లేష్ ముదిరాజ్, మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జమాల్పూర్ నర్సోజి జిల్లా నాయకులు పార్టీ విట్టల్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్, మున్సిపల్ ఇన్చార్జిలో, గోవింద్ సంతోష్ రెడ్డి, సీనియర్ నాయకులు జంగంపేట సాయిబాబా గౌడ్, కొజ్జాపురం మధుసూదన్ గౌడ్, పోతరాజు శరత్, షాద కోటేశ్వరరావు, గడ్డం రవీందర్ పేర్ల లక్ష్మణ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఖండాయపాలెం వేణుగోపాల్, దివ్యశ్రీ పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా భాస్కర్ రావు



**వెల్దండ ఫిబ్రవరి 04 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం మేరకు కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా వెల్దండ సింగిల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి భాస్కరరావు ను నియమించడం జరిగింది. ఇక్కడ ఇన్చార్జిగా ఉన్న వాళ్య నాయక్ భూత్పూర్ ఇన్చార్జిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడు తూ.. కల్వకుర్తి మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడమే లక్ష్యంగా కార్యాచరణ, వ్యూహాలను, బూతు స్థాయి సమన్వయంపై నాయకుల కీలక సలహాలు, సూచనలు పాటించి గెలుపు దిశగా కృషి చేస్తామని తెలిపారు.

# ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు అవగాహన సధస్సు

**మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 04 (జనంసాక్షి);** మునిసిపల్ కార్పొరేషన్,భూత్పూర్,దేవరకద్ర మున్సిపాలిటీలకు జరుగనున్న రెండవ సాధారణ ఎన్నికలు - 2026 ఎన్నికల్లో వార్డ్ మెంబెర్స్ గా/కార్పొరేటర్ గా పోటీ చేయు అభ్యర్థులు ఎన్నికల వ్యయ పరిమితి మరియు ఎన్నికల్లో ప్రచార నిమిత్తం చేసే ఖర్చుల వివరాలు ఏ విధంగా నమోదు చేయాలో పోటీలో ఉన్న అభ్యర్థులకు మహబూబ్ నగర్ కార్పొరేషన్ కు సంబంధించి అంబేద్కర్ కళాభవన్ లో,భూత్పూర్ కు సంబంధించి భూత్పూర్ మున్సిపాలిటీ లో,దేవరకద్ర కు సంబంధించి ఎం.పి.డి.ఓ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి సదస్సు కు జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు శ్రీనివాస్ బాబు హాజరై అభ్యర్థులకు తగు సూచనలు చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల ఖర్చు నిర్వహణకు సంబంధించిన



రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనలు తెలిపారు.. ఈ నెల తేదీ 5 తేదీ 7 మరియు 9 వ తేదీ లలో వ్యయశీ చేయు సమయంలో వ్యయాలకు సంబంధించిన వౌచర్లు, బిల్లులు తీసుకొనవలెను మరియు వాటిని రిజిస్టర్ల తనిఖీ సమయంలో అభ్యర్థి గాని అతని ఏజెంట్ గాని హాజరై వారి రిజిస్టర్ లు సంబంధిత అధికారుల చే వెరిఫై చేయించుకొనవలెను.ఎన్నికల ప్రచార ఖర్చుల కోసం ప్రత్యేకంగా తెరిచిన బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే అన్ని లావాదేవీలు నిర్వహించడం. ఎన్నికల ఖర్చులన్నింటినీ అభ్యర్థి ఎన్నికల ప్రయోజనం కోసం తెరిచిన బ్యాంకు ఖాతా నుండి చెల్లించాలి అన్నారు. అంతే కాకుండా ఇట్టి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అథారిటీ ఎన్నికలు నిష్పక్ష పాతంగా నిర్వహి స్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యయ పరిశీలన నోడల్ అధికారి కె. టైటస్ పాల్ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 45 రోజులలోపు ఎన్నికలలో పోటీచేసిన ప్రతి అభ్యర్థి విధిగాతాము నిర్వహించిన ఎన్నికల వివరాలను సంభందించిన మునిసి పల్ కమిషనర్ లకు సమర్పించాలి లేనిచో మున్సిపల్ చట్ట ప్రకారం , ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకొనబడును అని తెలిపారు..ఇట్టి కార్యక్ర మంలో నోడల్ టీం సభ్యులు జగన్ మోహన్ రెడ్డి, మనసుర్, నంద కిశోర్ అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధి చేస్తాం

### మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి):** బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి పేట మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ తరపున 8 వార్డులలో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అమ్మపల్లీ శిరీష చెన్న రెడ్డి లకు మద్దతుగా నారా యణపేట మాజీ శాసనసభ్యులు,జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షు లు ఎస్ రాజేందర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే నారాయణపేట మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేస్తామని, ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నారాయణ పేట మున్సిపాలిటీ ఇంచార్జిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జనగామ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు విజయసాగర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కారు గెలుపును ఎవరు ఆపలేరు

### రాష్ట్ర నాయకుడు నాగర్ దొడ్డి వెంకటరాములు



**మల్దకల్ ఫిబ్రవరి4 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ హామీలను తుంగలో తొక్కి అబద్ధాలతో అడ్డదారుల్లో అధికారంలోకి వచ్చి 26 నెలలు గడిచిన నేటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని బిఆర్ ఎస్,రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు అన్నారు.బుధవారం గద్వాల పట్టణంలోని 10 11 24 వార్డులలో అభ్యర్థుల తరపునుండి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగద్వాల ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థుల్ని గెలిపిస్తే గతంలో జరిగిన అభివృద్ధి లాగే మళ్లీ అభివృద్ధి చేస్తామని,గత పది సంవత్సరాల్లో కెసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి అందరికీ తెలిసిన అని మంచినీళ్ల కోసం అల్లాడిపోయిన గద్వాల పట్టణ ప్రజలకు ఇంటింటికి నల్ల ఇచ్చిన ఘనత కేసిఆర్ కే దక్కిందని అన్నారు. సిసి రోడ్లు,కొత్త బస్టాండు నిర్మాణం గద్వాల జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం,మెడికల్ కళాశాల,నర్సింగ్ కళాశాలతో పాటు అనేక విద్యాసంస్థలను గద్వాలకు టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిందని మళ్లీ టిఆర్ఎస్ను గెలిపిస్తే రాబోయే కాలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తుందని అన్నారు.ఈ ప్రచారంలో 24వ వార్డు అభ్యర్థి గువ్వల గోపాల్ తో పాటు మాజీ కౌన్సిలర్ అన్వర్,రియాజ్,రఘునాథ్, జగదీష్,మక్బుల్ ,11వ వార్డులో అభ్యర్థి నస్రిన్ అర బేగంతో పాటు అతి కుర్రహ్మాన్ రఫీ, యూనిస్ , నరసన్న,పదో వార్డు చాంద్ పాషా, పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అప్పగింత

**మల్దకల్ ఫిబ్రవరి 4(జనంసాక్షి):** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వ్యక్తులుపోగొట్టుకున్న సెల్ ఫోన్లును మల్దకల్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగావెంటనే ఎస్సై కొండ శ్రీహరి అట్టి దరఖాస్తులను స్వీకరించి మిస్సింగ్ అయిన మొబైల్ ఫోన్లను కానిస్టేబుల్ విజయరాజు ద్వారా ట్రేస్ చేసి అట్టి ఫోన్లను వాటి యజమానులైన రవికుమార్, రాజు,పవన్, ఉదయ్ కుమార్ లకు బుధవారం పోలీస్ స్టేషన్లో అప్పగించారు.



## 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణలో అప్రమత్తంగా వ్యవహరించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్ బ్యూరో జనవరి 04(జనంసాక్షి);** బుధవారం జిల్లా కేంద్రంలో బ్యాలెట్ పేపర్ల ముద్రణ కొరకు ఎంపిక చేసిన ప్రింటింగ్ ప్రెస్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించి ముద్రణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల లో భాగంగా నామినేషన్ల ప్రక్రియ ముగిసిందని, నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అర్హత గల అభ్యర్థులకు నిబంధనల ప్రకారం ఎన్నికల గుర్తులు కేటాయించడం జరిగిందని తెలిపారు. మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో 347 మంది, భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని 10 వార్డులలో 41 మంది, దేవరకద్ర మున్సిపల్ పరిధిలోని 12 వార్డులలో 40 మంది, అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 2 మున్సిపాలిటీలలో మొత్తం 428 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించడం జరిగిందని, ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యం బ్యాలెట్ పేపర్ల ముద్రణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి,బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ నోడల్ అధికారి డి.ఆర్.డి. ఓ నర్సింహులు,పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి,ఉద్యాన శాఖ డి.డి.వేణుగోపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుర్చీతో వ్యక్తిపై దాడి

### సోదరుడు మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు

**రేవల్లి, ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** గోపాల్ పేట మండలంలోని పాల్కెపాడు గ్రామానికి చెందిన పిచ్చుకుంట్ల వెంకటేష్ వారి పాలి భాగస్తులైన ఆంజనేయులు, బాలరాజు, చెన్నారాయుడు ముగ్గురు కలిసి గోపాల్ పేటలోని ఓ హోటల్లో భోజనం చేస్తున్న సమయంలో ఇరువురికి మధ్య బాట తగవు గురించి సంభాషణ వచ్చి ముగ్గురు కలిసి పిచ్చుకుంట్ల వెంకటేష్ ను కుర్చీతో దాడి చేయగా అతనికి తీవ్ర గాయాలయ్యాయి. అతని సోదరుడైన మహేష్ కు ఫోన్ ద్వారా సమాచారం తెలియజేయగా చికిత్స నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సోదరుడు మహేష్ ఫిర్యాదు మేరకు ముగ్గురు పై కేసు నమోదు చేసినట్లు గోపాల్ పేట ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

## పూడిన కాలువలను వెంటనే పూడిక తీయాలి

### ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత



**మల్దకల్ ఫిబ్రవరి 4(జనంసాక్షి):** మండల పరిధిలోనిఎల్కూరు గ్రామంలో ఉన్న పాల్వాయి రోడ్డు పొడవున ఉన్న కాలువను,చెరువును ఆనుకుని ఉన్న మధ్య తూము నుండి పెద్ద కాలువ ద్వారా రైతుల పొలాలకు నీళ్లు సరఫరా అవుతు ప్రాంతానికి వెళ్లి భారత కమ్యూనిస్టు నాయకులు పరిశీలించారు.ఆ కాలువలు పూడి గడ్డి,జమ్మూ మొలిచి గ్రామంలో నుండి వచ్చే మురికి నీరు కూడా ప్రధాన కాలువలలో కలుస్తూ ఆ నీరు ఎటుపారక కాలువలు దెబ్బతిని,కాల్వకి ఆనుకుని ఉన్న ఇండ్ల పునాదులు కూడా నాశనం అవుతున్నాయి.అలాగే దోమల బెడద దుర్వాసన కాల్వ పక్కన ఉన్న ప్రజలకు తీవ్ర అనారోగ్య సమస్యలను కలిగిస్తున్నాయి కావున ఈ సమస్యను ఎల్కూరు గ్రామ సెక్రెటరీ,సర్పంచ్,ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లి కూడా సమస్యల గురించి వివరించి కాలువలను పూడిక తీసి వెంటనే కాలువ నిర్మాణాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్కూర్ గ్రామస్తులు తిమ్మారెడ్డి, ఖాజా,క్రిష్ణ,భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు మండల కార్యదర్శి జి రంగన్న.జి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం బిజెపినీ గెలిపించండి

### బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ

**నారాయణపేట ఫిబ్రవరి 4(జనంసాక్షి) :**అభివృద్ధి కోసం నారాయణపేట మున్సిపాలిటీలో బీజేపీని గెలిపించాలని బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పూటకో పార్టీ మారే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని వారి మాటలు నమ్మొద్దని అన్నారు. హామీలు ఎగ్గొట్టి మాట తప్పిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరారు. నారాయణపేట మున్సిపా లిటీలోనీ 9 వ వార్డు బిజెపి అభ్యర్థి బి.కృష్ణ తరపున ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తు న్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని కోరారు. కాంగ్రె స్ అధికా రంలో కి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సి పాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటా యించలేదని విమర్శించా రు.కానీ ఎన్నిక లు రావడం తోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధు లతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారాయణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్టణం లోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తరలించి వైద్యం దూరం చేయడమేనని ధ్వజ మెత్తారు.పట్టణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నా రు.ప్రజలను పట్టించుకొని పూటకో పార్టీ మారే వ్యక్తులకు బుద్ధి చెప్పాలని కోరా రు.మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి కి ఆస్కారం ఉంటుందని బిజెపి అభ్యర్థి కృష్ణ నీ ఆదరించాలని గెలిపించాలని కోరారు.



# కడుపులో ఉన్న బిడ్డకు కూడా సంక్షేమం అందించిన ఘనత కె.సి.ఆర్.ది

- జిల్లా సాధనతో ఉపాధి అవకాశాలు పెరిగి ప్రజల జీవన ప్రమాణాలలో అభివృద్ధి
- గత అభివృద్ధికి అండగా నిలిచి గులాబీ జెండా రెపరెపలాడించాలి
- పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించిన వారికి ఇకపై పార్టీతో సంబంధం లేదు
- మున్సిపల్ ఎన్నికల ప్రచార భేరి మోగించిన నిరంజనుడు

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి4 (జనంసాక్షి):** కడుపులో ఉన్న బిడ్డకు కూడా సంక్షేమం అందించిన ఘనత కె.సి.ఆర్.దని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నరు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,మున్సిపల్ ఎన్నికల సందర్భం గా5, 18,19,20,21వార్డుల అభ్యర్థులు గోర్ల.ప్రేమ్ కుమార్,మదన్,మురళీ సాగర్,సునీల్ వాల్మీకి,పుట్ట. ఆంజనేయులు తరపున గాంధీనగర్ వీధిలో "కార్నర్" మీటింగ్ ద్వారా ప్రచారం నిర్వహించారు. పెద్ద ఎత్తున పాల్గొన్న



ప్రజలను ఉద్దేశించి,మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాట్లాడుతూ పాత పట్టణాన్ని రోడ్ల విస్తరణ,నల్ల చెరువు దురస్తు,మాత శిశు సంక్షేమ కేంద్రం,క్రిటికల్ కేర్ సెంటర్,వంటి అభివృద్ధి పథకాలు తెచ్చి కొత్త పట్టణానికి ధీటుగా తీర్చిదిద్దాం అని అన్నారు. సౌకర్యాలు పెరగడంతో భూముల విలువలు పెరికి ప్రజలు ఆర్థికంగా ఎదిగారని ఇవన్ని ముందు చూపుతో చేశామని అన్నారు.చేసిన అభివృద్ధిని కాపాడుకోలేని దుస్థితో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని రెండేండ్లలో తట్టెడు మట్టి తీసిన పాపాన పోలేదని ప్రజల్లో ఆలోచించి అండగా నిలిచి బి.ఆర్.ఎస్,మిత్ర



పక్షాల అభ్యర్థులను గెలిపించి గులాబీ జెండా రెపరెపలాడిం చాలి అని పిలుపునిచ్చారు. మహిళల కు 2500,తులం బంగారం,నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా బరోసా విద్యార్థిను లకు స్కూటీలు ధాన్యానికి బోనస్ గ్యాస్ సబ్సిడీ రైతులకు రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు బీమా,ఆసరా పింఛన్లు,ఆటో కార్మికులకు బకాయిలు చెల్లించలేని కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పలని అన్నారు.నిరంజన్ రెడ్డికి ప్రజల నుండి అనూహ్య స్పందన,తో చేతులెత్తే చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరో 8 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది

- నాడు సంక్షోభం...నేడు సంక్షేమం..
- కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం
- మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో
- ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి4 (జనంసాక్షి):** రానున్న మరో ఎనిమిది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీనే అధి కా రంలో ఉంటుందని, నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు,వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వనపర్తి పట్టణం లోని 33, 24 వార్డులలో మార్నింగ్ వాక్ చేపట్టి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోనే,నిరుపేదలకు ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే ఇందిరమ్మ



ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్ర యాణం, ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు చేపడుతూనే ఇప్పటికీ వనపర్తి పట్టణంలో 50 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం, 23 కోట్ల రూపాయలతో పాలిటెక్నిక్ విద్యార్థులకు వసతి గృహాల నిర్మాణం రాజభవణ పునరుద్ధరణ,గల్లీలలో ఐమాస్ట్ లైట్లు ఏర్పాటు, పది సంవత్సరాల పాలనలో మురికి కూపాలుగా మారిన కాలనీలలో డ్రైనేజీల నిర్మాణం సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి కాలనీలను



సుందరంగా మార్చిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు.మరో 8 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని వనపర్తిని అన్ని రంగాలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు యువకులు,మహిళలు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు

- ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తాం
- బిఆర్ఎస్ పార్టీ ...ఉద్యమం నుండి పుట్టిన పార్టీ
- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరారెడ్డి

**ఊర్కొండ ఫిబ్రవరి 04, (జనంసాక్షి) ;** అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదనీ బిఆర్ఎస్ పార్టీ ఉద్యమం నుంచి పుట్టిన పార్టీ అని ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న ఊరుకొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులపై ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ



మండల అధ్యక్షుడు ధ్యాప వీరారెడ్డి తెలిపారు.తెలంగాణ ప్రజలకు గ్యారంటీలు ,ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులు,మహిళలను ఇబ్బంది లకు గురిచేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయని ఆయన అన్నారు.నేపథ్యంలో ప్రజా సమస్యలపై శాంతియుతంగా రాస్తారోకో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరారెడ్డి, మండల పార్టీ ముఖ్య నాయకులు కృష్ణ గౌడ్ బక్క జంగ య్య, శ్రీనివాసులు, మల్లేష్, బాలరాజు గౌడ్,రాజశేఖర్,రామావత్ దేవేందర్ 8 మంది బిఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం ప్రజాస్వామ్య హక్కులను అణిచివేయడమే అని మండి పడ్డారు.అక్రమ కేసులకు భయపడే వాళ్ళం మేము కాదని, ప్రజల కోసం చివరి వరకు పోరాడే ఉద్యమ నాయకులమని స్పష్టం చేశారు. ప్రభుత్వ దమనకాండ ఎంత పెరిగినా బిఆర్ఎస్ పోరాటం ఆగదని, ప్రజల పక్షాన గొంతెత్తుతూనే ఉంటామని వీరారెడ్డి తెలిపారు.

# విద్యార్థుల క్రీడా ప్రతిభకు సి.ఎం. కప్ మంచి ప్రోత్సాహం

**రాజాపూర్, ఫిబ్రవరి 4(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన సి.ఎం. కప్ క్రీడల్లో రాజాపూర్, రంగారెడ్డిగూడ, తిరుమలాపూర్ ,కల్లేపల్లి తదితర పాఠశాలల విద్యార్థినీలు, విద్యార్థులు కబడ్డీ, కోకో,వాలీబాల్ క్రీడల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ రామకృష్ణ, ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్, దుష్యంత్ రెడ్డి పాల్గొని, క్రీడలను ప్రారంభించారు. అనంతరం క్రీడలనుద్దేశించి పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకుక్రీడలపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మంచి క్రీడాకారులను ఉపాధ్యాయులు తయారు చేస్తున్నారు. దానికి మరింత ప్రోత్సాహకంగా సి.ఎం.కప్ ప్రతి సంవత్సరం పెట్టి గెలుపొందిన విద్యార్థుల ను మండల స్థాయి నుండి జిల్లా,జిల్లాస్థాయి నుండి రాష్ట్ర స్థాయి కి ఎంపికచేస్తూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా భవిష్యత్తు లో ఉద్యో గ ఉపాది అవకాశాలకు ఎంతో తోడ్పడతాయని అన్నారు.



## ఇందిరా మహిళా శక్తి భవనానికి భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్



**వెల్దండ ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలోని 7వ వార్డులో రూ. 10 లక్షలతో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవనానికి గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, స్థానిక పాలకవర్గంతో కలిసి గురువారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అదేవిధంగా.. రూ. 6 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఉప సర్పంచ్ బస్సమోని శ్రీను, వార్డు సభ్యులు మసిగుండ్ల వెంకటేష్, గుడ్డేటి కిష్టాల్, ముదిగొండ కవితర మేష్, గోసుల కొండయ్య, బాదేపల్లి రమేష్, పిల్లి దేవేందర్,మారేపల్లి శ్రీను, రేవల్లి మానస రాజు, సిర్సనగండ్ల శేఖర్, మల్లేశ్వరి రంగనాథం, వాణి పురుషోత్తం చారి, జంగిలి సునీత ఆనంద్, నాయకులు రాఘవేందర్ రెడ్డి, ఎండి హమీద్, మట్ట నాగేశ్వర్, కృష్ణ ముదిరాజ్, కాసారపు వెంకటయ్య, పుట్ట యాదయ్య, కొయ్యల పుల్లయ్య, మాసుల బాలరాజ్, మట్ట నిరంజన్, గడ్డటి నారాయణ, సుధాకర్, కృపానందం, శేఖర్, శ్రీను, ఈదులపల్లి శ్రీనివాస్, మట్ట భరత్ గౌడ్,అధికారులు పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ రెడ్డి, కార్యదర్శి గిరి గౌడ్, గ్రామ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవల సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం కార్యక్రమం



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ పట్టణంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో కార్యక్రమం నిర్వహణ ముఖ్య అతిథిగా హాజరైన ఏ. శ్రీదేవి, సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ క్యాన్సర్‌పై అవగాహన, నివారణ, చికిత్స ప్రోత్సాహమే ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ లక్ష్యమని అన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వయంగా క్యాన్సర్ రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య వివరాలు తెలుసుకున్న శ్రీదేవి, క్యాన్సర్ రోగులకు కుటుంబం, సమాజం మద్దతుగా నిలవాలని సూచిం చారు. రోగులకు మానసిక ధైర్యం ఎంతో అవసరమని క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే నివారించవచ్చని అవగాహన కల్పించాల న్నారు. తొలిదశలో గుర్తిస్తే సరైన వైద్యం ద్వారా పూర్తిగా నియంత్రిం చవచ్చని తెలిపారు. క్యాన్సర్ బాధితులు మానసికంగా దృఢంగా ఉండాలని, క్యాన్సర్ రోగులకు పండ్ల పంపిణీ చేసిన నిర్వాహకులు, క్యాన్సర్ రోగులతో కలిసి కేక్ కట్ చేయించి ధైర్యం నింపిన అధికారులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరామ్ ఆర్య -- డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ భవాని భాయి, డీఎంహెచ్ఓ డాక్టర్ కె. రవికుమార్, సీఎస్ఆర్ ఎంఓ డాక్టర్ రవిశంకర్, గైనకాలజిస్ట్ డాక్టర్ సుప్రియ, డిప్యూటీ డీఎంహెచ్ఓ పాలియేటివ్ కేర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, ఎన్‌సీ ఓడీ కోఆర్డినేటర్స్ విజయ్ కుమార్, మల్లేష్ పాల్గొన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై. శ్రీనివాసులు, హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ హాజరు. డీపీఎంఓ సుకుమార్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

### గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 4 (జనం సాక్షి)** : సమాజంలోని అన్ని వర్గాల ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం రాకముందు మన సమాజంలో అంటరానితనం వంటి పలు సామాజిక రుగ్మతలు ఎక్కువగా ఉండేవని, ఎంతోమంది సంఘ సంస్కర్తల కృషి ఫలితంగా అస్పృశ్యతను,ఇతర రుగ్మతలను రూపుమాపడం జరిగిందన్నారు.ఆనాటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతేడాది నుంచి ఏటా ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. మనుషులంతా ఒక్కటే, కలిసిమెలిసి జీవించాలన్న సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ దినోత్సవం దోహదపడుతుందని పేర్కొన్నారు. మనం ఏ హోదాలో ఉన్నప్పటికీ మన దగ్గరకు వివిధ పనుల నిమిత్తం వచ్చే పౌరులకు మన పరిధిలో అవసరమైన సేవలు అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పిలుపునిచ్చారు. అనంతరం సామాజిక న్యాయ దినోత్సవం ప్రతిజ్ఞను చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావు,జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం,రమేష్ బాబు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సునీత బాల్‌రెడ్డి ముమ్మర ప్రచారం



**నర్సాపూర్ (జనంసాక్షి)** : నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు పెద్దమ్మ కాలనీలో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి సునీత బాల్ రెడ్డి బుధవారం ప్రజలతో భారీ ర్యాలీగా వెళ్లి ముమ్మర ప్రచారం చేశారు. గడపగడపకు తిరుగుతూ 9వ వార్డు ప్రజలు తనకు కేటాయించిన కారు గుర్తుపై ఓటు వేసి మళ్లీ కౌన్సిలర్ గా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. మళ్లీ అవకాశం ఇస్తే 9వ వార్డును మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

# పదవి ఉన్నా లేకున్నా ప్రజల వెంటే.. బండమీదిపల్లి గొంతుకగా మారేపల్లి

### జనబలంతో దూసుకుపోతున్న మారేపల్లి సురేందర్ రెడ్డి.. మేయర్ రిజర్వేషన్లు మారినా.. వెనకడుగు వేయని సురేందర్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 04 (జనంసాక్షి)** : మున్సిపల్ ఎన్నికల వేళ మహబూబ్ నగర్ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ముఖ్యంగా బండమీదిపల్లి డివిజన్ నుంచి పోటీ చేస్తున్న మారేపల్లి సురేందర్ రెడ్డి తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. గతంలో పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా సేవలందించి, ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో స్వచ్ఛంద పదవీ విరమణ (వి ఆర్ స్ ) తీసుకున్న ఆయన, ఇప్పుడు రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.

**కుటుంబ నేపథ్యం – రాజకీయ అనుభవం**

సురేందర్ రెడ్డికి రాజకీయాలు కొత్తేమీ కాదు. గతంలో తన తల్లి గారిని హన్వాడ నుంచి పోటీ చేయించి, ఎంపీపీగా గెలిపించుకోవడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆ అనుభవంతోనే ఇప్పుడు నేరుగా ఎన్నికల బరిలోకి దిగారు. మేయర్ పదవిపై ఆయన అనుచర గణం ఆశలు పెట్టుకున్నప్పటికీ, రిజర్వేషన్లు అనుకూలించని తరుణంలో కూడా వెనకడుగు వేయకుండా, కార్పొరేటర్‌గా అయినా ప్రజలకు సేవ చేయాలనే పట్టుదలతో ఆయన ముందుకు సాగుతున్నారు.

**ప్రజల్లో భారీ స్పందన**

ప్రస్తుతం సాగుతున్న ఎన్నికల ప్రచారంలో సురేందర్ రెడ్డికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయనకు స్థానిక మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్నారు. కష్టాల్లో ఉన్నవారికి, తనను నమ్ముకున్న అనుచరులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి అవసరాలను తీర్చడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారనే పేరు సంపాదించుకున్నారు. బండమీదిపల్లి డివిజన్ అభివృద్ధికి తనవంతు కృషి





చేస్తానని, ప్రతి ఓటరుకు అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇస్తున్నారు. జనబలం చూస్తుంటే ఈ ఎన్నికల్లో మారేపల్లి సురేందర్ రెడ్డి విజయం నల్లేరుపై నడకేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ముందు మురిపాలు.. వెనక గునపాలు

**పెబ్బేరు ఫిబ్రవరి 4 (జనంసాక్షి)** : మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ముందు మురిపాలు వెనకాల గునపాలు చందంగా ఓటర్లు వ్యవహరిస్తున్నారు. ఆయా పార్టీలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు వార్డుల వారీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటరు మహాశయులకు శతకోటి వందనాలు అంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒకసారి ఆదరించండి వార్డుల అభివృద్ధి చూస్తామని తెగేసి చెబుతున్నప్పటికీ నాలుగు రోజుల ఆర్భాటం తప్ప మరొకటి కాదని ఓటర్లు నమ్మశక్యం కాదంటున్నారు. ఎన్నికలు వస్తూనే ఉన్నాయి పోతూనే ఉన్నాయి కానీ మార్పు రాలేదంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. వార్డుల వారీగా ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న మా లెక్కలు మాకు ఉన్నాయి అంటూ ముందుకు సాగుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఒక్క ఓటు కూడా విలువైనది కావడంతో ప్రచారం లో జాగ్రత్తలు పాటిస్తున్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సామాజిక అవగాహన ర్యాలీ



**రేవల్లి (జనంసాక్షి)** : ప్రభుత్వ డిగ్రీ కళాశాల కో ఎడ్యుకేషన్ వనపర్తి ఎన్ఎస్ఎస్ యూనిట్ 2&4 శీతకాల శిబిరం ఆరవ రోజుల్లో భాగంగా గ్రామంలో సామాజిక అవగాహన ర్యాలీనీ ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ వంశీధర్ ప్రారంభించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న వాలంటీర్లు ప్రజల్లో ప్రధానంగా ఈ అంశాలపై అవగాహన కల్పించారు. దేశ సేవలో ఎన్ఎస్ఎస్ పాత్ర గురించి ప్రజలకు వివరించారు. మూఢనమ్మకాలు తగ్గించే ప్రయత్నాలు, బాల్య వివాహాల పై అవగాహన, బహిరంగ మలవిసర్జన నియంత్రణ, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు, ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ సమతుల్యత. డ్రగ్స్ వినియోగంపై అవగాహన, దేశ యువత బాధ్యత, ఓటర్ సామాజిక బాధ్యత వంటి అనేక అంశాలపై అవగాహన కార్యక్రమాలు గ్రామంలో ప్రతి వార్డు యందు గ్రామ ప్రజలకు ర్యాలీగా తిరిగి అవగాహన కల్పించారనీ ప్రోగ్రాం అధికారి దామ్‌సింగ్ తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్‌కు యోగపై ప్రతినిత్యం ఎలా అభ్యాసనం చేయాలో నేర్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాఘవేంద్ర, లెక్చరర్ వెంకటస్వామి, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి

### శాంతి భద్రతల పరిరక్ష ణకే ఫ్లాగ్ మార్చ్

### అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు వేయాలని,శాంతి భద్రతల పరిరక్షణ కోసమే పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు అదనపు ఎస్పీ రియాజ్ అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం నారా యణపేట జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసులు, టిఎస్ఎస్పి బెటాలియన్ల పోలీసులతో కలిసి భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ ఫ్లాగ్ మార్చ్ ఎస్పీ కార్యాల యం నుండి ప్రారంభమై ఓల్డ్ బస్టాండ్ నుండి మెయిన్ చౌక్, సరబ్ బజార్, పల్లా హనుమాన్ టెంపుల్, జంగిడి గడ్డ, మసుమల్లి దర్గా, అంబా భవాని టెంపుల్, మహంకాళి టెంపుల్, ఓల్డ్ బస్టాండ్ సత్య నారాయణ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పి మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు, ఎన్నికల సమయంలో ఎవరూ చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, భయ భ్రాంతులకు గురికా కుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజల్లో నమ్మ కం, భద్రతా భావం పెరుగు తుందని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని అదన పు ఎస్పీ స్పష్టం చేశారు. ఈ ఫ్లగ్ మార్చ్‌లో సిఐ శివ శంకర్, ఆర్ఐలు నరసింహ, విజయ్ భాస్కర్, ఎస్ఐలు నరేష్, వెంకటేశ్వర్లు, రాముడు, కృష్ణ చైతన్య, రాజు, గాయత్రి, శిరీష జిల్లా పోలీసులు, టిఎస్ఎస్పి బెటాలియన్ పోలీసులు తది తరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పదో తరగతి స్టడీ మెటీరియల్ అందజేత



**రేగోడ్, ఫిబ్రవరి 04 (జనంసాక్షి):** మెదక్ జిల్లాలోనే అది మారుమూల గ్రామం.. అక్కడ ప్రభుత్వం ఉచిత విద్య పేరిట విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలను కల్పిస్తోంది. వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ‘సాక్షి, తనవంతు సాయంగా మరో ముందడుగు వేసింది. సామాజిక బాధ్యతలో భాగంగా.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులందరికీ పదో తరగతి స్టడీ మెటీరియల్ అందజేయాలని సంకల్పించింది. సాక్షి కృషి అభినందనీయమని స్థానిక ఎంఈఓ గుర్నాథ్ హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన రేగోడ్‌లోని మోడల్ స్కూల్‌లో 100 మంది విద్యార్థులకు బుధవారం పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 34, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 28, జగిర్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 11, గజ్వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7, టి లింగంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 25 మంది విద్యార్థులకు రూ.60 వేలు విలువగల పదో తరగతి స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. త్వరలో పరీక్షలు జరగనున్న పదవ తరగతి విద్యార్థులకు సాక్షి యాజమాన్యం స్టడీ మెటీరియల్ అందజేసి అండగా నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

**పోటీ పరీక్షలకు ఉపయోగం**

సాక్షి అందజేసిన స్టడీ మెటీరియల్ నాణ్యమైన విద్యతోపాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా ఉందన్నారు. స్టడీ మెటీరియల్.. సాక్షి దినపత్రికలో ప్రతిరోజు వచ్చే ఎడ్యుకేషన్ పేపర్ ను చదివితే విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో సాక్షి సంగారెడ్డి సర్కులేషన్ ఆఫీసర్ తిరుపతి, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ స్వయంప్రభ, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సుశీల, సీఆర్పీ సంతోష్ కుమార్, చంద్రశేఖర్, హరికృష్ణ, సాక్షి ఏజెంట్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.